పరులకోసం
తనను తాను
ఆత్మాహుతి చేసుకున్న
ఆమెకి శ్మశానంలో
చోటుదొరకలేదెందుకని?

# పగ

నందం
రామారావు
కథ

ఒక స్త్రీ నుదుట నుంచి కారుతున్న రక్తపు చుక్కలా ఆకాశం ఎర్రగా వుంది. మంటల్లో కాలిపోతున్న పసిపిల్ల వాడి శవంలా సూర్యుడు ఎర్రగా వున్నాడు!

సాయం సమయం చల్లగా లేదు.

చలిగా కూడా కాదు.

మరెలా వుంది?

వెచ్చగా వుంది.

వెచ్చదనం కోసం ప్రాకులాడుతున్న మల్లయ్య శరీరం ఇంకా వెచ్చగా వుంది.

పొలంలో తన పనేదో చూసుకుంటూ త్వరగా ఇంటికి వెళ్ళాలని పారిజాతం మహా ఇదైపోతోంది. చేస్తున్న పని ఐపోగా ప్రక్కనే వున్న చిన్న కాపలో గబగబా కాళ్ళూ చేతులు కడుక్కుని మల్లయ్య ఎదుట నిలబడింది పారిజాతం.

"ఏటే పారిజాతం. అప్పుడే పనైపోయిందా?" అన్నాడు.

"ఐపోయింది బాబుగారూ. నిన్నడిగితే డబ్బులు ఇవేళిస్తానన్నారు. ఇస్తారా బాబుగారూ?"

మల్లయ్య పారిజాతికేసి చూశాడు.

పారిజాతం త్రిబుల్ ఫైవ్ సిగరెట్ పాకెట్‌లా వుంది. అరిస్ట్రోక్రాట్ ఫుల్ బాటిల్‌లా వుంది. వేయించిన కారం జీడిపప్పులా వుంది. ఇంకా చెప్పాలంటే ఉషోదయంలో మంచులో తడిసి విచ్చుకున్న గులాబీలా వుంది. వెన్నెల్లో సన్నజాజుల్ని కుప్పగా పోసినట్టుగా వుంది.

"అదేవిటో పారిజాతం... నిన్ను చూస్తుంటే చాలు..." మల్లయ్య పకాపకా నవ్వేశాడు.



అప్పటికే తలొంచుకుని వున్న పారిజాతం.

"బాబుగారూ! చీకటి పడుతోంది. వెళ్ళి అన్నం వండుకోవాలి. నా కోసం నా మావ, ఇద్దరు పిల్లలూ ఎదురుచూస్తూ వుంటారు. దయచేసి డబ్బులిప్పించండి" అని అన్నది.

ఏవిటే? ఎప్పుడు చూసినా నా మావా, పిల్లలూ అంటావ్? ఒకసారి నాకేసి చూడకూడదా ఏవిటి?"

"మీరు అలా అనకూడదండి"

"అనకపోతే వచ్చేస్తావా?" అంటూ మల్లయ్య పకపకా నవ్వేసి.

"చూడు పారిజాతం! ఇక్కడెవరూ లేరు. నేనెన్నిసార్లడిగినా నువ్వేదో అంటూనే వున్నావ్" అన్నాడు.

"బాబుగారూ! నాకు డబ్బులిస్తే వెళ్ళిపోతాను"

"నీకు డబ్బు కావాలి. అంతేగా. తీసుకో ఇస్తాను. అదిగో అక్కడ కొత్తగా వేసిన పాక వుంది చూశావా? ఆ పాక ఇంద్రభవనంలా వుంటుంది. ఐనా పారిజాతం రోగంతో మంచమెక్కిన మొగుడుతో కాపురం ఎలా చేస్తావే? పైగా ఇద్దరు పిల్లల్ని పోషించాలి. నే చెప్పినట్టు నడుచుకున్నావనుకో అంతా ఆనందమే. అంచేత అక్కడ కొచ్చెయ్ " అన్నాడు.

ఆ సమయంలో పడమటి దిశలో సూర్యగోళం పారిజాతం కోపంలా మండిపోతోంది!

సుఖం కోసం వేసుకున్న పాకలోకి వెడుతున్న మల్లయ్యకేసి ఓసారి చూసింది.

ఇంటి దగ్గర తనకోసం, తనేమైనా తినడానికి తీసుకొస్తానని ఇద్దరు పిల్లలు ఆకలితో గోడకానుకుని ఎదురు చూస్తూ వుంటారు.

తన జబ్బు నయం కావడం కోసం మందులేమైనా తీసుకొస్తుందేమోనని తన రాకకోసం మంచంలోనే వున్న భర్త ఎదురు చూస్తూ వుంటాడు. కానీ, ఇప్పుడు

తను ఇంటికి ఏం తీసుకెళ్ళడం లేదు. అష్టైశ్వర్యాలను తీసుకెళ్ళాలనుకుంటె తీసు కెళ్ళగలదు. 'నీతి' అనే రెండు అక్షరాలను మరచిపోతే. కానీ, తానా పని చెయ్యదు!

అక్కడ మల్లయ్య పాకలో చాలా నిబ్బరం గా పారిజాతం కోసం ఎదురుచూడసాగాడు. పారిజాతం తప్పకుండా వస్తుందని అతని నమ్మకం. పిల్లల్ని, మొగుడ్ని ఎన్నాళ్ళని పస్తులుంచుతుంది? వాళ్ళకోసమైనా పారి జాతం రాకతప్పదు.

మల్లయ్య నమ్మకాన్ని వమ్ము చేస్తూ పారిజాతం చాలా నిబ్బరంగా ఇంటికేసి నడక సాగించింది!

పారిజాతం ఇంటికెళ్ళే సరికి చీకటి పడిపోయింది. గుడిసె ముందు సందడేలే దు. కిరసనాయిలు దీపం కూడా వెలగడం లేదు. అలికిడి కాకుండా నెమ్మదిగా దొంగలా తడిక తీసుకుని లోపలకెళ్ళింది. తనింట్లో తనే దొంగలా ప్రవేశిస్తోంది. అలికిడైతే పిల్లలు లేచి 'ఆకలి' అంటూ ఏడుస్తారని పారిజాతం భయం. అగ్గిపెట్టె ఎక్కడుం టుందో తెలుసు గనుక లేసి దీపం వెలిగించి ంది. తాళ్ళతో అల్లి ఎప్పుడైనా ఏ క్షణంలోనైనా విరిగిపడి పోవడానికి సిద్ధంగా వున్న మంచంలో చంద్రం పడుకుని నిద్రపో తున్నాడు. కొన్ని క్షణాలు భర్తకేసి, ఆ మంచంకేసీ చూసింది.

ఈ మంచంలోనే తను ఎన్నో సుఖాల నూ, వైభవాలనూ అనుభవించింది. గత కాలపు అనుభవాలకు చిహ్నంగా ఈ మంచం వుండిపోయింది. ఇప్పుడు ఇదే మంచంలో చంద్రం రోగంతో లేవలేక పోతున్నాడు.

పారిజాతం దీపం బుడ్డి ఎత్తి పట్టుకుని పిల్లలకేసి చూసింది. చాపమీద ఏడేళ్ళ శీను కాళ్ళు ముడుచుకుని పడుకున్నాడు. వాడి వంటిమీద చొక్కా కూడా లేదు. మాసి చినిగిపోయిన నిక్కరు మాత్రం వుంది. మరోవేపు ఐదేళ్ళ లక్ష్మి పడుకుని వుంది. ఆ పాపకు బాగా మాసిన గౌను మాత్రం వుంది. జుట్టంతా నూనె లేక చిందరవందరగా వుంది. దోమలు కుట్టగా ఆ పాప ఉలిక్కిపడి చేత్తో కాలు గోక్కుం టూ కళ్ళు తెరచి చూసింది. అప్పుడే పారిజాతం దీపాన్ని ఒక చేత్తో పట్టుకుని వంగుని పిల్లల ముఖంలోకి తొంగి చూస్తోంది

ఆ పిల్ల తల్లిని గుర్తుపట్టి "అమ్మా" అంటూ గొల్లున యేడుస్తూ లేచి తల్లిని కౌగలించుకుంది.

కూతురిని సముదాయిస్తూ "ఎందుక మ్మా ఏడుస్తున్నావ్?" అరి.

"అమ్మా! నాకాకలేస్తోందే?"

ఆ మాట వినడంతోనే ఆ తల్లి కూతుర్ని గట్టిగా పొదివి పట్టుకుంది. కూతురికి ఏం చెప్పాలో, ఎలా చెప్పాలో, ఎలా ఓదార్చాలో తెలియక కళ్ళల్లో నీళ్ళు తిరుగుతుండగా కూతురు వీపు నిమురుతూ వుండిపోయింది! ఇంతలో కొడుకు శ్రీను కూడాలేచి కూర్చుని తల్లికేసి తదేకంగా చూడసాగాడు.

ఆ పిల్లలిద్దర్నీ ఆ స్థితిలో చూడగానే పారిజాతం కడుపు తరుక్కుపోయింది. అప్రయత్నంగా ఆమె కళ్ళల్లో నీళ్ళు తిరిగా యి. పిల్లలకు ఒక్క ముద్ద అన్నం

పెట్టలేని దౌర్భాగ్యపు బ్రతుకైపోయింది. పారిజాతంలేచి గ్లాసుతో మంచినీళ్ళు తీసుకొచ్చి పిల్లలకు తాగించి... "రేపు అన్నం తిందురుగాని, ఇప్పుడు తినకూడదు. ఇంత రాత్రప్పుడు అన్నం తింటే అరగదు. జబ్బు చేస్తుంది. పడుకోండి" అంటూ చాపమీద పిల్లల్ని పడుకోబెట్టింది.

పిల్లల సందడికీ, భార్య మాటలకీ ఎప్పుడనగానో లేచిన చంద్రం "కూలి డబ్బు తీసుకురాలేదా?" అని అడిగాడు. పారిజాతం, భర్త దగ్గరకెళ్ళి ప్రక్కనే కూర్చుని జుట్టులోకి వేళ్ళు పోనిచ్చి నిమురుతూ "నీ వంట్లో ఎలా వుందయ్యా" అన్నది.

"ఎలా వుందేవిటే పిచ్చిదానా? మనలాటి వాళ్ళకి ఏ రోగమొచ్చినా అదేవిటో తెలిస్తేగదా, ఒకవేళ తెలిసినా అది నయమయితేగదా! రోగంతో మంచం లోంచి లేవలేక అలాగే చచ్చిపోవలసిందేనే" చంద్రం ఆపైన మాట్లాడలేకపోయాడు. గొంతు దుఃఖంతో పూడుకుపోయింది. ఐనా, శక్తినంతా కూడదీసుకుని

"మనకు అన్నం లేకపోయినా ఫర్లేదు. పిల్లలకైనా కొంచెం పెట్ట గలిగితే చాలు" అన్నాడు.

కామందు కూలి డబ్బు రేపిస్తానన్నాడు. రేపట్నుంచి ఇక మనకేం లోటుండదయ్యా. నువ్వు హాయిగా పడుకో" అంటూ పారిజాతం భర్తకు చినిగిన దుప్పటి కప్పి తనూ పడుకుంది.

పడుకున్నదన్న మాటేగానీ ఆమెకు నిద్ర రావడంలేదు. కళ్ళు మూసుకుంటే చాలు ఏవేవో భయంకరమైన దృశ్యాలు భయపెట్ట సాగాయి. అర్ధరాత్రి సమయంలో ఆకలికి తాళలేక పిల్లలు ప్రాణాలు విడిచినట్టు, భర్త మంచంలోంచి లేవాలని ప్రయత్నించి లేవలేక దుఃఖిస్తున్న సమయంలో ఇంటి పైకప్పు కూలిపోయి భర్త మీద పడినట్టూ...

పారిజాతం అశాంతిగా అటూఇటూ



## రైటర్!

మాస్టారు ఆసక్తిగా రాముని అడిగారు.

"ఒరేయ్! చిన్నప్పుడు బూతులు మాట్లాడినందుకు క్లాసునుండి బయటకు పంపించాను. ఇప్పుడేమి చేస్తున్నావు"

"తెలుగు సినిమాలకు మాటలు రాస్తున్నానండీ"

"ఆ!"

– కన్నెబోయిన గోపీనాథ్ (బస్వాపురం)

కదిలింది.

'నేనేమైనా ఫర్లేదు. నా పిల్లలూ, నా భర్త రేపటినుంచి సుఖంగా వుండాలి' అని అనుకుంది పారిజాతం.

* * *

మధ్యాహ్నం సమయంలో అందరూ భోజనాలు చెయ్యటానికి చెట్టు క్రింద కెళ్ళినప్పుడు పారిజాతం పాకవేపు కెళ్ళింది. పాకదగ్గర మల్లయ్య కుర్చీలో కూర్చుని సిగరెట్టు కలుస్తున్నాడు. ఆమె సరాసరి ఆయన దగ్గరకెళ్ళి తలొంచుకుని నిలబడింది. పారిజాతాన్ని చూడ్డంతోనే ఆయన గంభీరంగా 'ఏవిటి?' అన్నాడు.

దించిన తలయెత్తకుండానే మాట్లాడకుండా వూరుకుంది.

''ఏన్నే ఏవిటి?''

పారిజాతానికి ఎలా మాట్లాడాలో తెలియడంలేదు. కానీ, ఒక్కటి మాత్రం తెలుస్తోంది. ఇంటిదగ్గర అందరూ ఆకలితో అలమటించి పోవడం!

''ఈ రోజు మండి నేను మీ దాన్ని బాబుగారూ'' అన్నది.

ఆమె అన్న మాటలు నిజమో, అబద్ధమో తెలియక మల్లయ్య ఆశ్చర్యంగా ఆమె కేసి చూశాడు.

పారిజాతం తలొంచుకునే వుంది!

''అవును -బాబుగారూ! మీరు నా కోసం ఆరాటపడుతున్నారు. నా కుటుంబం కోసం నేను మీమీద ఆధారపడుతున్నాను. మా కుటుంబానికేలోటూ రాకుండా సమరు చూడాలి''

''ఇదిగో చూడు పారిజాతం! మాటంటే మాటే. సాయంత్రం పనైపోగానే ఇక్కడికొచ్చెయ్. ఆ తర్వాత మన పని చూసుకుందాం'' అన్నాడు మల్లయ్య.

* * *

బాగా చీకటి పడిపోయిన తర్వాత ఆ పాకలోంచి బయటకొచ్చింది పారిజాతం. జుట్టంతా చెదరిపోయి. చీరంతా నలిగిపోయి . అస్సలు మనిషి మొత్తమే నలిగిపోయింది.

ఆ చీకటిలో అడుగులో అడుగు వేసుకుంటూ నడవసాగింది. ఆలోచించడానిక్కూడ ఆమె మనస్సూ, మెదడూ పని చెయ్యడంలేదు! శరీరమంతా పచ్చిపుండులా వుంది. పులి పంజా తగిలి గిలగిలా కొట్టుకుంటున్న అల్ప ప్రాణిలా వుంది.

అతి కష్టంమీద నడుస్తోంది. ఆ పొలాల్లో ఎక్కడ ఏ విధమైన అలికిడి వినిపించడంలేదు. ఆకాశంలో నక్షత్రాలు మెరవడంలేదు.

గాలి మాత్రం చల్లగా వుంది. ఐనా, ఏం ప్రయోజనం?

ఆ నిశ్శబ్దాన్ని చీల్చుకుంటూ దూరంగా ఎక్కడో తీతువొకటి భయంకరంగా అరుస్తూ ఎటో వెడుతోంది.

పారిజాతం భయం భయంగా నడుస్తోంది.

ఈ విశ్వమంతా ఒక్కసారిగా భగ్గున మండి సర్వనాశనమై, ఆ నాశనంలోంచి తను పుట్టుకొచ్చినట్టు...

నడుస్తున్నదల్లా ఏదో వెలుగు కనిపించినట్టు దిగ్గున తలెత్తి చూసింది. తనుంటున్న పాకే. ఇళ్ళల్లోంచి ఎక్కడెక్కడ

దీపపు వెలుగు కనిపిస్తోంది.

పారిజాతం చెమటపట్టిన ముఖాన్ని పమిటకొంగుతో తుడుచుకుంది.

చేతిలో వున్న డబ్బును విష సర్పాన్ని పట్టుకున్నట్టుగా పట్టుకుంది.

ఎలాగైతేనేం అతి కష్టం మీద ఇంటి కొచ్చింది.

ఆ చీకటిలో ఇంటిముందు దీపపు బుడ్డిని పట్టుకుని తన రాకకోసం చూస్తున్న భర్తనీ, పిల్లల్నీ చూసి పారిజాతం నిలువునా వణికిపోయింది!

నోట మాటరాక మూగగా రోదించింది.

"నువ్విప్పుడుదాక రాకపోతే ఏం జరిగిందోనని హడలిపోయాను"

పారిజాతం నోటమాట రాక భర్తవేపు చూడలేక తలదించుకుంది.

"నువ్వింత రాత్రి వరకూ ఎప్పుడూ లేవుకదా. మాకు భలే భయమేసిందే అమ్మా" అంటున్న కొడుకుని దగ్గరకు తీసుకుని, మరో చేత్తో కూతురి తల నిమురుతూ "రండి. అన్నం పెడుతాను" అంటూ పారిజాతం గబగబా లోపలకెళ్ళింది.

* * *

కలత నిద్దర్లో ఎప్పుడో మెలుకువ రాగా పారిజాతం కళ్ళు తెరచి చూసింది. టైమెంతయిందో తెలీదు. తెల్లవారడానికింకెంత సమయం పడుతుందో? కళ్ళు మూసుకున్నా నిద్ర రావడంలేదు.

తెల్లవారడంతోనే భర్తను పట్నం తీసుకెళ్ళాలి.

తీసుకెళ్ళి డాక్టర్‌కు చూపించాలి.

తను తమ మాపను బ్రతికించుకోవాలి.

అదే తను కోరుకునేది!

ఎంతకీ నిద్రపట్టక పోవడంతో లేచి ఇంట్లో పనులు చేసుకోసాగింది. పనులన్నీ ముగించి భర్తనూ, పిల్లల్నీ లేపింది.

"మావా! నీ పనులన్నీ

# వేలి పెయింటింగ్



రెండు వేల సంవత్సరాల క్రితమే చైనాలో వేలితో పెయింటింగ్ వేసేవారు. మరుగునపడ్డ ఆ కళని 50 సం. నుంచి వు ల్యాయ్ యెన్ అనే ఆయన షాంఘైలో చిత్రకళ నేర్చుకుని స్వంతంగా రంగుల్లో వేలుని ముంచి చిత్రాలు రంగులు పూయసాగాడు.

అంతే ఆయన చిత్రకళా ప్రదర్శనాలు అమెరికా, ఇంగ్లండు దేశాల్లో ప్రశంసించాయి. లండన్‌లో ఆయన ప్రదర్శనాన్ని 50 వేల మంది తిలకించారట. వలమ్మూరుని రాజ్యశ్రీ

తొందరగా కానియ్. ఈ రోజు పట్నం వెళ్ళి పెద్ద డాక్టర్‌గారికి చూపిద్దాం''.

''డాక్టరా? నీకేమయినా మతి పోయిందా? ఎంత డబ్బు కావాలో తెలుసా?''

''డబ్బు గురించి నీకేం బెంగొద్దు. నువ్వు త్వరగా కానియ్'' అంటూ పారిజాతం అక్కడనుంచి ఇవతల కొచ్చేసింది. ఎదురుగా వున్న భర్త అడిగే ప్రశ్నలకు తను జవాబులు చెప్పలేదు గనుక.

డాక్టర్‌కు చూపించి, మందులు కొని ఇంటికి తిరిగొస్తుంటే దారిలో చంద్రం అన్నాడు.

''ఇంత డబ్బు ఖర్చుపెట్టి చూపించకపోతే ఏం పోయింది? మనిషి ఈ రోజు కాకపోయినా మరో రోజైనా పోవలసిందే గదా. ఐనా, నీకింత డబ్బు ఎక్కడ నుంచి వచ్చింది''.

''కామందుగారు అప్పిచ్చారు మావా. నీకు త్వరలో నయమవుద్దని డాక్టరు బాబుగారు చెప్పారు. నీకు నయమైన తర్వాత ఇద్దరం కలిసి పనిచేసి అప్పు తీర్చేద్దాం''.

అలాగే నంటూ తలూపాడు చంద్రం.

పారిజాతం ప్రతివారం భర్తని పట్నం తీసుకెళ్ళి డాక్టర్‌కు చూపించి తీసుకురాసాగింది. ఖరీదైన మందులు ఇవ్వడంవల్ల చంద్రం త్వరగానే కోలుకోసాగాడు.

దేశంలో జరుగుతున్న అక్రమ సంబంధాల కథలన్నీ తెలుస్తాయన్న రూలేం లేదు. అలా తెలిస్తే ఈ దేశంలో చాలా కుటుంబాలు అడ్రసుల్లేకుండా పోతాయి. ఐతే, ఇక్కడ, ఎప్పుడు ఎవరు ఎలా పసిగట్టారోగాని మల్లయ్యా, పారిజాతానికీ వున్న అక్రమ సంబంధాన్ని 'పాలెం'లో సినిమా కథలుగా చెప్పుకోసాగారు.

సినిమా కథలెప్పుడూ వినడానికి రసవత్తరంగానే వుంటాయి. ఈ రసవత్తరమైన కథ ఆనోటా ఆనోటా పడి చంద్రం చెవినపడింది. ఈ కథలు చంద్రం విని ముందుగా ఆశ్చర్యపోయాడు. ఆపైన కోపం తెచ్చుకున్నాడు. కోపమైతే తెచ్చుకున్నాడు గానీ భార్య మీదున్న నమ్మకాన్ని పోగొట్టుకోలేకపోయాడు. అందుకే భార్యను ఎప్పుడూ ఆ విషయమై అడగలేదు.

ఆ రోజు మల్లయ్య భార్య వూరు వెళ్ళి వుండడంవల్ల ఇంటిపనంతా పారిజాతం మీదనే పడింది. ఉదయం లేచిన దగ్గర్నుంచీ వళ్ళంతా జ్వరం వచ్చినట్టుగా వుంది. తలంతా పోటుగా వుంది. ఆ రోజుకి పనిలోకి వెళ్ళకుండా ఇంటి దగ్గరే వుండిపోవాలనుకుంది.

మల్లయ్య పాలేరు వచ్చి కబురు చెప్పడంతో వెళ్ళక తప్పలేదు. పనులన్నీ అతికష్టం మీద పూర్తిచేసి అన్నం కూరా వండి అన్నీ సర్ది మల్లయ్యకు చెప్పి వెళ్ళిపోదామనుకుని ఆయన గదిలోకి వెళ్ళింది. గదిలోకి పారిజాతం రావడం చూసిన మల్లయ్య...

''రా పారిజాతం! నీకోసమే చూస్తున్నాను. మా ఆవిడ లేదుగదా. ఇవేళ గొప్ప పండుగనుకో. ఆ పాకలో ఎప్పుడూ హడావుడియే. వెళ్ళి తలుపేసిరా!'' అన్నాడు.

''నేను తొందరగా ఇంటికి వెళ్ళిపోవాలనుకుంటున్నానండి''

''ఇంటికా?''

"అవును బాబుగారూ! ఈ రోజు నా వంట్లో కూడా బాగాలేదు".

"మాడు పారిజాతం. ఆనందానికి వంట్లో బావుండకపోవడం పెద్ద అవరోధం కాదు".

"ఈ ఒక్కసారికే దయ చూపండి".

"దయా..." అంటూ మల్లయ్య పకపకా నవ్వేసి...

"నా దయ నీకెప్పుడూ వుంటుంది. అవునూ! రేపు మీ ఆయన్ని డాక్టర్ దగ్గరకు తీసుకెళ్ళాలి కదూ! డబ్బెద్దా?" అన్నాడు.

కొందరికి ఎప్పుడు ఎవర్ని ఎలా లొంగదీసుకోవాలో బాగా తెలుసు.

ఈ విద్య తెలిసిన వారికి జీవితంలో ఫేలవుటమంటూ వుండదు.


అవును! భర్తను డాక్టర్ దగ్గరకు తీసుకెళ్ళాలి. అందుకు డబు కావాలి. ఈ మాట వినడంతోనే పారిజాతం కంపించి పోయింది. నోట మాటరాక నిస్సహాయంగా అలాగే నిలబడి పోయింది. కళ్ళు తిరుగుతున్నట్టునిపించి కుర్చీని ఆసరాగా వేసుకుని అతి కష్టం మీద నిలబడింది.

సరిగ్గా ఆ సమయంలోనే మల్లయ్య విద్విలాసంగా నవ్వుతూ కుర్చీలోంచి లేచి పారిజాతం రెండు భుజాలమీద చేతులు వేసి ఆమెను ముందుకు లాక్కున్నాడు.

దీన్ని బలవంతమంటారో లేక ఇద్దరూ కలిసి చేసుకున్న ఒడంబడికలో ఒక భాగమంటారో తెలియదుగానీ పారిజాతం మాత్రం చిన్న ఆర్తనాదంలాటిది చేసి మల్లయ్యకు లొంగిపోయింది.

ఆమె ఆర్తనాదం ఎవరికీ వినిపించదు. ఒక వేళ వినిపించినా ఆ ఆర్తనాదం ఎటువంటిదో ఎవరికీ తెలియదు. ఒక అబల తనను తాను అర్పించుకుంటూ నిస్సహాయంగా చేసిన ఆర్తనాదం అది!

ఆ గదిలోంచి బయటకొచ్చిన పారిజాతానికి అంతా చీకటిగానే వుంది.



దారితప్పిన మనిషిగా ఆ చీకటిలో దారి వెదుక్కుంటూ నడవసాగింది!

* * *

ఇంత రాత్రి వరకూ ఎక్కడున్నావని మావ అడిగితే తనేం సమాధానం చెబుతుంది? తనేనాడైతే శరీరకంగా పతనమైందో, ఆనాటి నుంచే భర్తతో సరిగ్గా వుండలేకపోతోంది. తాను చేస్తున్న ఈ పాపపు పనిని భర్తకు చెప్పి క్షమించవలసిందిగా కోరుకోవాలని చాలాసార్లు అనుకుంది.

ఈ నీచపు పనిని తనెందుకు చేస్తోందో అర్థం చేసుకుని ఆదరించగలడా భర్త? తప్పును ఒప్పుగా స్వీకరించి భర్త సానుభూతి పొందాలని తనకెప్పుడూ లేదు.

తప్పనేది ఎప్పటికీ తప్పేగదా!

"ఎవరా నడిచేది?" ఎవరో ప్రశ్నించాడు.

"నేనే" అంది.

"నువ్వేటే?" ఫెళ్ళున నవ్వు.

"అవున్లే ఇంత చీకట్లో నువ్వు కాకపోతే ఇంకెవరొస్తారు"

"అవునే! పాపా ఆయనకి జబ్బు నయమయి పోయిందటగా. మొత్తానికి 'డబ్బు' బాగానే ఎనకేసుకున్నావ్".

"ఆ మల్లయ్య ఇంటి నుంచేగా వచ్చేది?'

దారిలో అనేకమంది అనేక రకాలుగా మాటలతో హింసించినా, ఎవరికీ సమాధానం చెప్పకుండా కళ్ళల్లో నీళ్ళు తిరుగుతుండగా ఇంటికి చేరింది పారిజాతం.

అప్పటివరకూ ఎన్నో ఆలోచనలతో వున్న చంద్రం, భార్యను చూడ్డంతోనే కోపంతో వూగిపోయాడు. ఈ రోజు అటో ఇటో తేల్చుకోవాలనుకున్నాడు. తన అసమర్థతను అలుసుగా తీసుకుని భార్య చేస్తున్న నీచపు పనిని ఈ రోజుతో సమాధి చేసెయ్యాలనుకున్నాడు.

అవును! ఇప్పుడే ఈ క్షణంలోనే తేల్చెయ్యాలి.

చంద్రం తలెత్తి భార్యకేసి చూశాడు.

అప్పుడే పారిజాతం నిద్రపోతున్న పిల్లంకు బట్టలు సరిచేస్తోంది.

ఒడిలిపోయిన ముఖంతో, శరీరమంతా చెమట్లుపట్టి ఏ క్షణంలోనైనా షోసొచ్చి పడిపోవడానికి సిద్ధంగా వున్న భార్యను చూడగానే చంద్రానికి ఎక్కడలేని జాలి కలిగింది.

తన భార్య చేస్తున్నదంతా ఎవరికోసం?

తన కోసం. తన పిల్లల కోసం.

ఎవరో ఏదో అనుకుంటున్నారని వాటిని నమ్మి తాను భార్యను అనుమానించడంలో అర్థం వుందా?

నిజమైనా అబద్ధమైనా పారిజాతం తనకు భార్యే!

* * *

ఏ జబ్బు ఏ మనిషికి ఎప్పుడు మొదలై ఎప్పుడు నయమవుతుందో తెలీదు. కానీ, చంద్రానికి చాలా త్వరగానే నయమయింది. డాక్టర్, చంద్రం జబ్బుకు ఏ పేరు పెట్టాడో తెలీదు గానీ ఇంత త్వరగా నయమయినందుకు ఎక్కువగా ఆనందించింది పారిజాతమే.

ఇక నుంచి తను మల్లయ్య దగ్గర పనులు మానేసి ఇంటిదగ్గరే వుండిపోతుంది.

ఆ సంగతే ఓ రోజు మల్లయ్యతో చెప్పింది.

"బాబుగారూ! మా కుటుంబానికి మీరు చాలా సహాయం చేశారు. నా మావకు జబ్బు నయమయింది. ఇక నుంచి ఆడే పనులోకి వస్తాడు. నేను రానండి".

"ఏవిటే నువ్వు రావా? మరి మన యవ్వారాలు..."

"ఈ రోజు నుంచీ అన్నీ మరచిపోండి"

"ఈ నీతిసూత్రాలు ఎప్పటి నుంచి నేర్చుకున్నావే పారిజాతం?" అన్నాడు.

ఈ మాటకి పారిజాతం మాట్లాడలేదు వంచిన తలెత్తకుండానే వుండిపోయింది.

అవును! ఆమె ఎప్పుడూ తలెత్తలేదు!

"పిచ్చి పిచ్చి మాటలు మానేసి సాయంత్రానికి పాక దగ్గరకు రా. ఏవిటె తెలిసిందా?"

"నేను రాలేనండి"

ఈ మాటకి మల్లయ్యకు ఎక్కడలేని కోపం వచ్చింది. ఎదురుగా వున్న పారిజాతాన్ని గొడ్డును బాదినట్టు బాదాలనిపించింది. రెండడుగులు ముందుకువేసి పళ్ళు పటపటా కొరికి...

"నాకెదురు సమాధానం చెప్పే స్థితి కొచ్చావన్న మాట. చూస్తాను. నీ సంగతేవిటో చూస్తాను" అన్నాడు.

ఇంక మల్లయ్యతో మాట్లాడం అవసరమనుకుని పారిజాతం అక్కడనుంచి వచ్చేసింది.

నాలుగు రోజులు గడిచాయి.

ఈ నాలుగు రోజుల్లో ఏ ఒక్కరోజు కూడా మల్లయ్యకు పారిజాతం కనిపించలేదు. ఓ రోజు ఇక మల్లయ్య వుండబట్టలేక మధ్యాహ్నం సమయంలో పారిజాతం ఇంటికే వచ్చాడు.

ఆ సమయంలో ఇంట్లో ఎవరూ లేరు ఒక్క పారిజాతం మినహా. ఆమె ఒక్కతే చినిగిన బట్టలు సూదితో కుడుతోంది. మల్లయ్యను చూడ్డంతోనే చేస్తున్న పని ఆపి...



## సత్యం!

రవి అనుమానంగా రాజాని చూస్తూ అడిగాడు.

"నాకు 'పరిచయం' అని నీకెలా తెల్సు"

"మీరా 'షైంట్' వేస్తారు".

"ఆ!..."

– టి.వి.రాఘవరావు (తిమ్మసముద్రం)

"రండి" అంటూ చిన్న బల్ల వుంటే ఆ బల్ల చూపించింది కూర్చోవడానికి.

"నీ కోసం రోజూ చూస్తున్నాను. నువ్వు రావడం లేదు" అన్నాడు.

ఆ మాటలో కోపం వుంది. ఆజ్ఞా వుంది. కసీ వుంది.

"నేను చెప్పాను గదా బాబుగారూ"

'చెప్తే సరిపోతుందనుకున్నావా?"

"నా మావను బ్రతికించుకోవడం కోసం ఒక్క తప్పు చేశాను. మళ్ళీ తప్పులు చేసుకుంటూ పోలేనండి".

"అవునే! నీ మావకు తగ్గిపోయిందిగదా. నా అవసరం తీరిపోయింది".

"లేదండి. మీ అవసరానికి మీకు ఎప్పుడు కావాలంటే అప్పుడు మీక్కావలసిన విధంగా సుఖమిచ్చాను. నా అవసరానికి మీరు డబ్బిచ్చారు. మా మావకు నయం కాగానే ఇటువంటి పనులు చెయ్యని ముందే మీకు చెప్పాను".

"ఇప్పుడెన్నయినా మాట్లాడతావే. అంతేనా... లేకపోతే... ఇంకెవడినయినా...' ' మల్లయ్య మాట పూర్తికాకుండానే పారిజాతం కోపంగా...

"బాబుగారూ! మీరు ఈ వూరికే పెద్దలు కావచ్చు. మీ మాటలు అన్ని చోట్లా చెలామణీ కావచ్చు. ఇక్కడ మాత్రం అది సాగదు. ముందిక్కడ నుంచి వెళ్ళిపోండి".

"నీ ఇంటికొచ్చిన నన్నే అవమానిస్తున్నావ్ కదూ. నేనెవరో నీకు తెలుసు" అంటూ మల్లయ్య విసురుగా అక్కడ నుంచి వెళ్ళిపోయాడు.

తెల్లవారింది.

తెల్లవారినా ఇంకా నిద్రలేవని తల్లిని లేపినా ఆ తల్లి కళ్ళు తెరవలేదు! తల్లి ఎంతకీ లేవకపోవడంతో భయపడిన పిల్లలు తండ్రిని పిల్చారు. చంద్రం చనిపోయిన భార్యను చూసి గొల్లున ఏడ్చేశాడు. చనిపోయిన పారిజాతం గురించి చాలా మంది చాలా రకాలుగా గుసగుసలాడుకున్నారు. నిన్నటివరకూ పిల్లలతో, భర్తతో వుండి ఈ రోజు ఏ జబ్బూ లేకుండా పోయిన పారిజాతాన్ని పుణ్యాత్మురాలన్నారు! కానీ, ఆమె ఎలా చనిపోయిందో ఎవరికీ తెలీదు.

పారిజాతం మాత్రం చనిపోయింది.

ఇది హత్య కాదు.

ఆత్మహత్యే!

తనను తాను, ఈ పాపపు శరీరాన్ని మళ్ళీ భర్తకు అందించలేక, ఎవరికీ అనుమానం రాకుండా పారిజాతమే చనిపోయింది.

ఈ అవమానాల నుంచీ, అవహేళనల నుంచి పారిజాతం నిష్క్రమించింది. కానీ, భార ఎందుకు చనిపోయిందో చంద్రం ఖచ్చితంగానే ఊహించ గలిగాడు.

ఆమె ఔన్నత్యానికీ, త్యాగానికీ మనస్సులోనే జోహారు లర్పించాడు. ఈ సమాజాన్ని ధైర్యంగా ఎదురించలేక భార్య పిరికిగా చనిపోయినందుకే చంద్రం మిక్కిలి విచారించాడు.

శవానికి చేయవలసిన ఏర్పాట్లన్నీ చేసిన తర్వాత ఆ కట్టెను తీసుకెళ్ళడానికి డబ్బు లేక 'మేళాలు' పెట్టలేకపోయాడు చంద్రం

అప్పటికి టైమ్ దాదాపు సాయంత్రం ఐదు గంటలు దాటుతోంది. ఎండ తీక్షణ ఇంకా తగ్గలేదు. గాలి వెచ్చగా వీస్తోంది.

కుటుంబం కోసం తనను తాను 'ఆత్మార్పణ' చేసుకున్న ఆ పుణ్యాత్మురాలిని స్మశానానికి తీసుకెళ్ళడానికి ఎవరూ ముందుకు రాలేదు!

చనిపోయిన పారిజాతం ఎటువంటిదో తెలిసిన నలుగురైదుగురు యువకులు ముందుకొచ్చి ఆ పాడెని భుజాల మీదకేసుకున్నారు.

ఇక్కడితో కథ అయిపోతే బాగానే వుండేది!

కానీ, అలా జరగలేదు.

పారిజాతం చనిపోయిందన్న వార్త తెలిసిన మల్లయ్య జాలి పడలేదు. పైపెచ్చు ఇంకా కోపంతో చిందులు తొక్కాడు. అసలా కుటుంబమే నాశనమవ్వాలని శాపనార్థాలు పెట్టాడు. తన మాటను కాదన్న వారెవరూ సుఖంగా బ్రతకడానికి వీల్లేదు.

''ఆగండి'' అన్న గర్జనకు పాడెని తీసుకెడుతున్న వారందరితోపాటుగా చంద్రం కూడా ఆశ్చర్యపోయాడు.

పాడెతో అడుగుముందుకు వెయ్యలేకపోయాడు.

''ఈ ఊరు స్మశానంలో శవాన్ని తగలబెట్టడానికి వీల్లేదు. ఈ స్మశానం అయ్యగారిది''.

ఈ మాట వినడంతోనే పాడెని మోస్తున్న చంద్రం.

''ఎవరు మీ అయ్యగారు'' అన్నాడు.

''నీకు తెలియదట్రా. మల్లయ్య బాబుగారు. ఆయనే ఈ విషయం చెప్పమన్నారు''.


కానీ, పాపం చంద్రానికి తెలియదు.

ఆ వూళ్ళో స్మశానమనేది వూరంతటికీ చెందుతుందని. అది ఏ ఒక్కరిదీ కాదని.

'ఐతే?' అన్నాడు చంద్రం.

'దాన్నిక్కడ కాల్చడానికి వీల్లేదు'.

'మరేం చెయ్యాలి'.



'అది మాకు తెలియదు'.

ఈ మాట వినడంతోనే చంద్రం పాడిని కింద పెట్టి ...

"ఏరీ అయ్యగారేరి?" అన్నాడు.

ఆ సమయంలో మల్లయ్య మేడ మీద నుంచుని ఈ వినోదాన్ని తిలకిస్తున్నాడు.


అప్పటికే జనం శనం చుట్టూ చేరారు.

చంద్రం తలెత్తి ఆ మేడ వేపు చూశాడు.

ఏదో నిర్ణయించుకున్న వాడిలా కోపంతో ఊగిపోతూ కిందపెట్టిన పాడిలోంచి 'వాసం' ఒకటి చర్రునలాగి మల్లయ్య భవంతివేపు వేగంగా నడవసాగాడు.

పడమటి దిశలో ఎర్రని ఆకాశంలో కడపటి సూర్య కిరణాలు చాలా శక్తివంతంగా వున్నాయి. అలా ముందుకు నడుస్తున్న చంద్రం ముఖం మీద ఎర్రని కిరణాలు పడి అతను రుద్రుడిలా వున్నాడు!

పశ్చిమాన ఇంకా సూర్యుడు కృంగిపోలేదు.



డిజైన్:ఆర్.రాధా బాలకృష్ణ (హైదరాబాద్)